ChimataMusic.com

# ఉరకలై గోదావరి.. ఉరికె నా ఒడిలోనికి..

**చిత్రం: అభిలాష (1983)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

ఉరకలై గోదావరి.. ఉరికె నా ఒడిలోనికి..

సొగసులై బృందావని.. విరిసె నా సిగలోనికి..

జత వెతుకు హృదయానికి.. శృతి తెలిపె మురళి..

చిగురాకు చరణాలకీ.. సిరిమువ్వ రవళి..

రసమయం జగతి!!

ఉరకలై గోదావరి.. ఉరికె నా ఒడిలోనికి!!

**చరణం 1:**

నీ ప్రణయ భావం.. నా జీవరాగం..

నీ ప్రణయ భావం.. నా జీవరాగం..

రాగాలు తెలిపే.. భావాలు నిజమైనవి..

లోకాలు మురిసే.. స్నేహాలు ఋజువైనవి..

అనురాగ రాగాల స్వరలోకమే మనదైనది..

ఉరకలై గోదావరి.. ఉరికె నా ఒడిలోనికి..

జత వెతుకు హృదయానికి.. శృతి తెలిపె మురళి..

చిగురాకు చరణాలకీ.. సిరిమువ్వ రవళి..

రసమయం జగతి!!

**చరణం 2:**

నా పేద హృదయం.. నీ ప్రేమ నిలయం..

నా పేద హృదయం.. నీ ప్రేమ నిలయం..

నాదైన బ్రతుకే.. ఏనాడొ నీదైనది..

నీవన్న మనిషే.. ఈనాడు నాదైనది..

ఒక గుండె అభిలాష పదిమందికి బ్రతుకైనది!!

ఉరకలై గోదావరి.. ఉరికె నా ఒడిలోనికి..

సొగసులై బృందావని.. విరిసె నా సిగలోనికి..

జత వెతుకు హృదయానికి.. శృతి తెలిపె మురళి..

చిగురాకు చరణాలకీ.. సిరిమువ్వ రవళి..

రసమయం జగతి!!